# అల్లరి

ALLARI



## చెప్పుకోండి

- ఇల్లంతా తిరిగింది. వెళ్లి మూలన కూర్చుంది?
  
  **- చీపురు**

- అందమైన చిన్నది. అందాల చిన్నది. నువ్వు చూస్తే నిన్ను చూస్తుంది. నేను చూస్తే నన్ను చూస్తుంది?
  
  **- అద్దం**

- చారల పాపకు దూది కుచ్చు?
  
  **- ఉడుత**

## తేడాలు కనిపెట్టండి



**ఒకేలా కనిపిస్తున్న ఈ రెండు చిత్రాల్లో 7 తేడాలున్నాయి. అవేంటో కనిపెట్టండి.**

## మీకు తెలుసా?



**ప్రపంచంలో** ఏ దేశవాసులైనా.. తమ గురించి తాము చెప్పుకునేటప్పుడు ఒకేరకమైన సంజ్ఞ చేస్తారు. 'నేను' అని చెప్పడానికి లేదా 'నేనేనా?' అని అడగడానికి తమ గుండెలవైపు చేయి చూపిస్తారు. చైనాలో మాత్రం కాస్త భిన్నం. ఇక్కడివారు చూపుడు వేలితో తమ ముక్కువైపు చూపించి.. 'నేనేనా?' అని అడుగుతారు.

## తెలుగు కథ

# ఫైస్‌లా

... ✍ పత్తిపాక మోహన్

**ఒకపారి** మన తిక్క శంకరయ్య పెండ్లాంతోని గల్లి పక్కూరికి పయానం గట్టిండు. పోతాంటె పోతాంటె తొవ్వల ఇద్దరు లొల్లి వెట్టుకుంట గనవడ్డరు. మనోన్ని సూడంగనే పెద్దమనిషి తీర్గ ఉన్నడని.. పంచాయితి చెప్పుమన్నరు. 'సరే' అంట.. ఇద్దరిట్ల ఒకన్ని కతేందో చెప్పుమని అడిగిండు. ఆడు చెప్పింది ఇని.. ''అరే! నువ్వు చెప్పింది నువద్దే! నువ్వే సయి'' అంట అన్నడు. దానికి రెండోడు.. ''అగో.. నువ్వేం పెద్దమనిషివి? నేను చెప్పేది ఇనకుంటనే.. ఆడు చెప్పిందే సయి అంటవు?'' అంట ఒర్రిండు. ''సరే! అయితె నువ్వుసుత చెప్పు'' అనంగనే.. రెండోడు గూడ కతంత చెప్పిండు. అది ఇని.. ''అగో! నువ్వే సయి'' అంట అన్నడు తిక్కోడు. గిదంత సూసుకుంట యాష్టకచ్చిన తిక్కోని పెండ్లాం.. ''ఎహే.. ఈళ్లిద్దరు సైగాదు!'' అంట అన్నది. అది ఇన్న మనోడు.. ''అవు.. అవు.. అదే సయి!'' అంటన్నడు మళ్లా! ఏం జెయ్యాల్నో అర్థంగాక ఆళ్లిద్దరు తల్కాయ గోక్కుంట నిలుసున్నరు.



## టంగ్ ట్విస్టర్స్

A skunk sat on a stump
and thunk the stump stunk,
but the stump thunk the
skunk stunk

## పెద్దల మాట



మనిషికి 'బలం' ఒక్కటే సరిపోదు. దానికి 'తెలివి' తోడు లేకపోతే.. 'జాగ్రత్త' పాటించకపోతే.. బలహీనమైన శత్రువు కూడా మిమ్మల్ని ఓడించగలదు.

**- చాణక్యుడు**

## అమర్చండి



A L B L

☐☐☐☐

**బొమ్మ ఆధారంగా అక్షరాలను సరైన క్రమంలో అమర్చండి.**

## పద్యం - భావం

**పగలుడుగ నాసలుడుగును**
**పగవుడుగం గోర్కెలుడుగు వడిజన్మంబుల్**
**తగులుడుగు భోగముడిగిన**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం :** విరోధాలు లేనప్పుడు ఆశలు ఉండవు. విచారం లేకపోతే కోరికలు ఉండవు. సుఖం నశించిన పుడు.. అనురాగం ఉండదు. త్రిగుణాలు నశిస్తేనే ముక్తి కలుగుతుంది.